క్లుప్తంగా

తాంసి ఎస్సైగా రాధిక బాధ్యతలు



సన్మానిస్తున్న నాయకులు

తాంసి: తాంసి ఎస్సైగా డి.రాధిక మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శివరాంను సిరికొండకు బదిలీ అయ్యారు. బేల ఎస్సైగా పనిచేస్తున్న డి.రాధిక బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనంతరం నూతన ఎస్సై, బదిలీపై వెళ్తున్న ఎస్సైను మండల నాయకులు కృష్ణ, రామన్నయాదవ్, గోవర్ధన్ సన్మానించారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

తాంసి: మండలంలోని కప్పర్ల గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక కళాబృందం సభ్యులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజాపాలన విజయోత్సవ సంబురాల్లో భాగంగా డీపీఆర్వో ఆదేశాలతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కళాజాత ప్రదర్శన ఇచ్చారు. సభ్యులు వెంకట్రావు, గట్టు రమేశ్, రవి, రాజలింగ్, నర్సమ్మ, శ్రీలత, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఎంపీటీసీ సంతోశ్ ఉన్నారు.

సంజీవ్ సేవలు మరువలేనివి

బజార్‌హత్నూర్: ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం కృషి చేసిన తుడుందెబ్బ వ్యవస్థాపక సభ్యుడు ఉయికే సంజీవ్ సేవలు మరువలేనివని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్కే పాండురంగ్ తెలిపారు. మండల కేంద్రంలో ఉయికే సంజీవ్ చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉయికే సుదర్శన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నైతం రమేశ్, నాయకులు రాజు, ఇస్తారి, గంగాధర్, నారాయణ, వడ్డి ఉత్తం, సందీప్, విఠల్, జల్కే పుష్ప, శాంతాబాయి, సునీత, వందన పాల్గొన్నారు.

శైలజ కుటుంబాన్ని ఆదుకోవాలి

తాంసి: కుమురం భీం జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ గురై మృతిచెందిన విద్యార్థిని శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తాంసి మాలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జ్యోతిబాపూలే చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని తహసీల్దార్ లక్ష్మికి మాలీ సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడంతోపాటు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. మాలీ సంఘం నాయకులు అశోక్, లింగన్న, విలాస్, సాయికుమార్, విఠల్ తదితరులు ఉన్నారు.

కారకులను శిక్షించాలి

ఆదిలాబాద్‌టౌన్: కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నాయకులతో కలిసి మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆమె మృతికి ప్రభుత్వం బాధ్యత వహించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అశోక్, సుంగు, హరీశ్ పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు చేపట్టాలి

నేరడిగొండ: అసంపూర్తిగా ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులను చేపట్టాలని మండలంలోని తేజాపూర్ గ్రామస్తులు కోరారు. ఎస్సీ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభమయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ఆడే గజేందర్‌ను కలిసిన నాయకులు

ఆడే గజేందర్‌ను మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. బజార్‌హత్నూర్ మండలంలోని పలు సమస్యలు, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల గురించి వివరించారు. దినేష్ కుమార్, ఉమేశ్, రాథోడ్ నందు కుమార్ ఉన్నారు.

'కేంద్రానివి ప్రజా వ్యతిరేక విధానాలు'

ఎదులాపురం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని కార్మిక, రైతు సంఘాల నాయకులు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం నిరసన తెలిపారు. దేవిదాస్, బొర్రన్న, వెంకట్ నారాయణ, దేవేందర్, జగన్‌సింగ్, రాజు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- ఊరూరా అంబేద్కర్‌కు నివాళులు



తలమడుగు: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సాక్షి నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, పంచాయతీ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూడళ్ల వద్ద అంబేద్కర్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేశారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రపంచంలోనే రాజ్యాంగం ఉన్న ఘనత మన దేశానిదని కొనియాడారు. లెప్రసీ అధికారి గజానంద్, స్టాటిస్టికల్ అధికారి బ్రహ్మానందం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

- తలమడుగు మండలం బరంపూర్‌లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయా పల్లెల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకొన్నారు.
- ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ సంగీత, వైస్ ప్రిన్సిపాల్ జగ్‌రాం, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు.
- జిల్లా కేంద్రంలోని ప్రజా సేవాభవన్‌లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటానికి డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్ని రాజకీయ శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. చరణ్ గౌడ్, బండారి సతీశ్, సంద నర్సింగ్ పాల్గొన్నారు.
- రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఇచ్చోడ మండలం తలమద్రి గ్రామంలో పంచాయతీ కార్మికులు, వంద రోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసిన కూలీలను ఆదిలాబాద్ జెడ్పీసీఈవో జితేందర్‌రెడ్డి సన్మానించారు. ఎంపీడీవో లక్ష్మణ్, పంచాయతీ ప్రత్యేకాధికారి గోవింద్‌నాయక్ ఉన్నారు.
- నేరడిగొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ఎన్ఎస్ఎస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ స్వామి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శబాన తరన్నుమ్ పాల్గొన్నారు.
- ఇంద్రవెల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూజ్య భంతేజీలు బౌద్ధబిక్షులు జీవక్, ప్రజ్ఞశీల్ పూలమాలలు వేశారు. అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులు సోన్‌కాంబ్లే మనోహర్, కాంరాజ్ వాగ్మరే ఉన్నారు. ఇంద్రవెల్లిలోని భీం ఆర్మీ ఆధ్వర్యంలో రాజ్యాంగం, అంబేద్కర్ జీవిత చరిత్రపై విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ఎంఈవో రాథోడ్ మానుకుమార్ బహుమతులు అందజేశారు.
- ఉట్నూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ ఉన్నారు.
- సిరికొండ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి డీఎల్‌పీవో ఫణీందర్ రాజ్యాంగ పీఠిక చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు. తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సంతోష్ కుమార్, ఈజీఎస్ ఏపీఎం భీంరావు ఉన్నారు.
- రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాక్షిలో 'రాజ్యాంగ నిర్మాతలకు వందనం' శీర్షికన ప్రచురితమైన కథనం బోథ్‌లోని నాగభూషణం పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తినిచ్చింది. ఈ కథనాన్ని ఉపాధ్యాయులు వారికి వివరించారు.
- ఉట్నూర్ ఐటీడీఏ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పూలమాల వేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఏపీవో వసంత్‌రావు, ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్, ఏవో దామోదర్ స్వామి పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నివాళులర్పిస్తున్న డీఎంహెచ్‌వో



తాంసి: జూనియర్ కళాశాలలో..



ఉట్నూర్‌రూరల్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



నార్నూర్ మండల కేంద్రంలో..



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తూ..



బోథ్: సోషల్ వెల్ఫేర్ గురుకులంలో..



సిరికొండ: ప్రతిజ్ఞ చేస్తూ..

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఇంద్రవెల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. మండలంలోని పిప్రి గ్రామంలో రూ.20 లక్షలతో నూతన పంచాయతీ భవనం, లక్కుగూడలో రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, దనోరా(బి) గ్రామంలో రూ.4 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. డీఆర్‌డీవో సాయన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, నాయకులు ఎండీ మసుద్, మెస్రం నాగ్‌నాథ్, ఎండీ జహీర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికే పెద్దపీట

ఉట్నూర్‌రూరల్: గ్రామాల అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తెలిపారు. మండలంలోని కన్నాపూర్‌లో మంగళవారం నూతన పంచాయతీ, బోయవాడ కాలనీలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. నాయకులు ఖయ్యుం, అన్సారి, లాజర్, రాహుల్, అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం జైనథ్ మండలం హాషింపూర్‌లో పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లతోపాటు వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్ల నిర్మాణ పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ప్రజాపాలన విజయోత్సవం

బేల: మండలకేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ప్రజాపాలన –ప్రజా విజయోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన కూలీలను మండల ప్రత్యేక అధికారి మనోహర్‌రావు సన్మానించారు. ఎంపీడీవో మహేందర్‌కుమార్, ఎంపీవో వినోద్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి సురేశ్ పాల్గొన్నారు.

'అరెస్టు అప్రజాస్వామికం'

నార్నూర్: కుమురం భీం జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ ఫుడ్ పాయిజన్‌తో మృతి చెందడం బాధాకరమని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు, డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని కుమురంభీం భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆందోళన చేపడితే పోలీసులు అప్రజాస్వామికంగా అరెస్టు చేశారన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని లేకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మాణిక్‌రావు, మండల అధ్యక్షుడు శ్రీరామ్, జై భారత్ మండల అధ్యక్షుడు పెందుర్ దీపక్ పాల్గొన్నారు.

నేడు, రేపు సోయాబీన్ కొనుగోళ్లు బంద్

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): సోయాబీన్ కొనుగోలుకు ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో జైనథ్ మార్కెట్‌లో బుధ, గురువారాల్లో రెండు రోజుల పాటు తాత్కాలికంగా కొనుగోళ్లను నిలిపివేస్తున్నట్లు సొసైటీ నిర్వాహకుడు గంగన్న ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు గమనించాలని కోరారు.

పరామర్శ

బేల: సాంగ్వి(జి) గ్రామానికి చెందిన ఆదివాసీ పోరాట హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి పరామర్శించారు. ఇచ్చోడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జంగు ఉన్నారు.

కొత్త మండలాల ఏర్పాటుపై 'కంది' హర్షం

కైలాస్‌నగర్: జైనథ్ మండల పరిధిలో సాత్నాల, భోరజ్‌లను కొత్త మండలాలుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

సింహగర్జన విజయవంతం చేయండి

తలమడుగు: హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు క్రాంతి కోరారు. మండలంలోని ఝరి, కజ్జర్ల, రుయ్యాడి, తదితర గ్రామాల్లో సభ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ప్రకాశ్, చంటి, నరసింహులు, రాకేశ్, గంగన్న ఉన్నారు.

బోథ్: మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మండల మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు కోరారు. సభ పోస్టర్లను మంగళవారం గ్రామాల్లో తిరుగుతూ ఆవిష్కరించారు. నాయకులు లక్ష్మణ్, మునేశ్వర్ సోమన్న, సురేందర్, ఊషన్న పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

తలమడుగు: తమ సమస్యలు పరిష్కరించాలని మహిళలు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను వేడుకున్నారు. మండలంలోని బరంపూర్‌కు వచ్చిన ఎమ్మెల్యేను మంగళవారం కలిసి విన్నవించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇప్పించాలని, ఎస్సీ వార్డులో సింగల్ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే..విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు.

సీఐటీయూ సభను జయప్రదం చేయండి

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): బాషెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం సీఐటీయూ కార్యాలయ ప్రారంభోత్సవ సభను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న కోరారు. జైనథ్‌లో మంగళవారం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 28న జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సీఐటీయూ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాయకులు అడెల్లు, ఊశన్న, రామన్న, అశోక్, పోతరాజ్ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

ఆదిలాబాద్‌టౌన్(జైనథ్): పోషకాహారంతోనే ఆరోగ్యంగా ఉంటారని జైనథ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాము అన్నారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాఠశాలలో న్యూట్రీ.. ఫ్రూటీ బ్రేక్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల పండ్లు, ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీధర్, అలీమొద్దీన్, తారచంద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని తెలంగాణ విజయ డెయిరీ ఉపసంచాలకుడు మధుసుదన్‌రావు తెలిపారు. మండలంలోని బోరిగామ జెడ్పీ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన హెల్త్ కార్నర్‌లో పాల్గొన్నారు. సెక్టోరల్ అధికారి నారాయణ, హెచ్ఎం రమకాంత్, పీఎస్సీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఎంఈవోకు సమ్మె నోటీసు అందజేత

నార్నూర్: సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు కనీస వేతనం, మినీమం టైం పేస్కేల్ అమలు చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎమ్మార్సీ, సీఆర్పీ సిబ్బంది కోరారు. ఈ మేరకు మంగళవారం ఎంఈవో పవార్ అనితకు సమ్మె నోటీసు అందజేశారు. సిబ్బంది జాదవ్ కైలాశ్, సుభాశ్, దేవిదాస్, శంకర్ తదితరులు ఉన్నారు.

మహిళలపై హింసను అరికట్టాలి

ఆదిలాబాద్‌టౌన్: మహిళలపై జరుగుతున్న దాడులు, హింసలను ప్రతిఒక్కరు అరికట్టాలని సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి అన్నారు. పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌లో గల అష్టలక్ష్మి స్పిన్నింగ్ మిల్లులో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖీ కేంద్రం ఆధ్వర్యంలో ఈ హింసకు వ్యతిరేకంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సఖీ ఆధ్వర్యంలో ఆపద సమయంలో టోల్‌ఫ్రీ 181, 1098, 1930, 100, 14567 నంబర్లపై సంప్రదించాలని సూచించారు. మహిళా సాధికారత కోఆర్డినేటర్ యశోద, లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర, నాగమణి ఉన్నారు.

డాటా ఎంట్రీ పరిశీలన

తాంసి: సమగ్ర ఇంటింటా సర్వే డాటా ఎంట్రీని వేగవంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ సూచించారు. మంగళవారం తాంసిలో సర్వే వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ లక్ష్మి, ఎంపీవో లింగయ్య ఉన్నారు.

సిరికొండ: మండలంలో సమగ్ర సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీని డీఎల్‌పీఓ ఫణీందర్ మంగళవారం పరిశీలించారు. ఆపరేటర్లకు సూచన చేశారు. తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో సంతోష్ కుమార్ ఉన్నారు.

రాజురా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



నేరడిగొండ: భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఇచ్చోడ: నర్సాపూర్‌లో పంచాయతీ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

నేరడిగొండ: రాజురాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. మండలంలోని రాజురా గ్రామంలో రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. ముందుగా గ్రామంలో జగదాంబదేవి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇదే గ్రామంలో పుట్టి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా కొబ్బరికాయ కొట్టానని తెలిపారు. గ్రామానికి రూ.8 కోట్లతో సెంట్రల్ లైటింగ్‌తోపాటు రోడ్డు పనులు ప్రారంభించామన్నారు. అంతకుముందు ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ ఎంఏ కలీమ్, ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంఈవో భూమారెడ్డి, ఎంపీవో లక్ష్మణ్, ఈజీఎస్ ఏపీవో వసంత్‌రావు, ఐకేపీ ఏపీఎం ఉత్తమ్, పంచాయతీ కార్యదర్శి రవణిత, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు సాబ్లే నానక్‌సింగ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ: గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. నర్సాపూర్‌లో రూ.20 లక్షలతో పంచాయతీ భవనం, రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు. అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, నాయకులు పాండురంగ్, నర్వడే రమేశ్, గణేశ్, వెంకటేశ్, రమేశ్, గ్రామస్తులు రాంచేందర్ తిడ్కె, ధృవముండే పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: వర్తమన్నూర్‌లో రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవనం, రూ.3 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. డీసీవో మోహన్, పీఆర్ ఈఈ శివరాం, డీఈ ఆడే ధర్మేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏఈ చంద్రశేఖర్, రాజారాం, మాజీ సర్పంచ్ కుర్మే నారమ్మ లక్ష్మణ్, సకేశ్, చంద్రశేఖర్, రమణ, సాయన్న, అరుణ్ పాల్గొన్నారు.

బోథ్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు నెరవేర్చాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. పిప్పల్‌ధరి పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం కౌఠ(బి)లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కాగా అసెంబ్లీలో తమ డిమాండ్లను లేవనెత్తాలని ఆశలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. కౌఠ(బి), పిప్పల్‌ధరి గ్రామాల్లో ఉపాధి పథకంలో వంద రోజులు పనులు పూర్తి చేసిన సిబ్బందిని ఎమ్మెల్యే సన్మానించారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, సురేందర్ యాదవ్, కౌఠ వీడీసీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

గుడిహత్నూర్: శాంతాపూర్‌లో రూ.12 లక్షలతో అంగవాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమి పూజల చేశారు. ఎంపీడీవో మహ్మద్ అబ్దుల్ హై, ఎంఈవో ఉదయ్‌రావ్, హెచ్ఎం సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బరంపూర్‌లో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులను సన్మానించారు. తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ, సీడీపీవో సురేఖ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైం డీఎస్పీ

గుడిహత్నూర్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైం డీఎస్పీ హసీబుల్లా అన్నారు. స్థానిక బస్టాండ్ వద్ద మంగళవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితులు ఫోన్ చేసి వివరాలు అడిగితే చెప్పవద్దనానరు. ఎవరైనా సైబర్ నేరానికి మోసపోతే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలన్నారు. ఎస్సై కె.మహేందర్, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న బోనగిరి సౌజన్య

తలమడుగు: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సివిల్ జడ్జి, భునగిరి సౌజన్య తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించేందుకే పాఠశాలలో ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంఈవో వెంకట్‌రావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అశోక్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఉమేశ్ డోలే, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, మురళీధర్ పాల్గొన్నారు.

వడగామ్‌లో పులి సంచారం?

ఇంద్రవెల్లి: మండలంలోని వడగామ్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు వచ్చిన పుకారు కలకలం రేపింది. మంగళవారం సాయంత్రం వడగామ్ అటవీ ప్రాంతంలో మేకలు మేస్తుండగా పులి కనిపించిందని కాపర్లు పరుగులు తీశారు. చేలలో పత్తి ఏరుతున్న మహిళలకు చెప్పడంతో వారు ఇంటికొచ్చారు. విషయం తెలుసుకున్న అటవీ అధికారులు ఘటనస్థలానికి వెళ్లి పరిశీలించి పులి ఆనవాళ్లు లేవన్నారు. తోడేలు లేదా నక్కను చూసి పులి అనుకున్నారని నిర్ధారించారు. ఈ ప్రాంతానికి పులి రాలేదని ఎఫ్ఎస్‌వో చంద్రారెడ్డి తెలిపారు.

పాఠశాలలో మాక్‌పోలింగ్



ఓటేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఇచ్చోడ: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని విద్యాలయ పాఠశాలలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. ఓటు వేసి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్యాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకుల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ జాహెద్, విద్యార్థులు పాల్గొన్నారు.